


తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460



## జాతీయ లోక్ అదాలత్‌ను

# సద్వినియోగం చేసుకోవాలి

**వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**



**వరంగల్,10డిసెంబర్,(తరంగాలు):** చాలా కాలంగా కోర్టులో పెండింగ్ లో వున్న కేసుల పరిష్కారం కోసం జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ నెల 14 న నిర్వహించబడే జాతీయ లోక్ అదాలత్ ప్రచార పోస్టర్‌ను వరంగల్ పోలీస్ కమిషనర్ ఆవిష్కరించారు. ఈ నెల డిసెంబర్ 14వ తేదిన జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అన్ని కోర్టు ప్రాంగణాల్లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడును. ఈ లోక్ అదాలత్ ద్వారా చట్టరీత్యా రాజీకి అర్హమైన క్రిమినల్ కేసులతో పాటు 2

## యువజన కాంగ్రెస్

# బలోపేతానికి కృషి చేయాలి

**పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి**

**ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని కలిసిన వరంగల్ అర్బన్ జిల్లా ఐవైసి అధ్యక్షులు దిలీప్ రాజ్**



**హైదరాబాద్,10డిసెంబర్(తరంగాలు),** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యువత కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పని చేయాలని అదేవిదంగా జిల్లాలో యువజన కాంగ్రెస్ బలోపేతం కోసం ప్రతి ఒక్కరిని సమన్వయం చేసుకుంటూ ముందుకు 2

## ఆశ వర్కర్లకు

# అండగా ఉంటా

**ఆశా వర్కర్లపై పోలీసుల లాఠీచార్జి అమానుషం**
**ఆశ వర్కర్ల పై దాడులు చేయడామే ప్రజా ప్రభుత్వ లక్ష్యమా**
**ఘటనకు కారకులైన పోలీస్ అధికారుల పైన చర్యలు తీసుకోవాలి**
**నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి**





**నర్సంపేట ఆర్సి, 10,డిసెంబర్ (తరంగాలు):** ఆశా వర్కర్లు ఎవరు అధైర్య పడద్దని వారికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. మంగళవారం పెద్ది సుదర్శన్ రెడ్డి మీడియా తో మాట్లాడుతూ ఆశా వర్కర్లు తమ న్యాయమైన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తే దాడులు చేస్తారా...?అని ప్రశ్నించారు. ప్రజా ప్రభుత్వం అంటే ఆశ వర్కర్ల పై దాడులు చేయడామేనా అని ప్రశ్నించారు...? ఈ ఘటనకు కారకులైన పోలీస్ అధికారుల పైన చర్యలు తీసుకోవాలని పెద్ది సుదర్శన్ రెడ్డి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఆశా వర్కర్లకి నెలకు 18 వేల రూపాయలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ తమ న్యాయమైన కోరికలను రాష్ట్ర 2

## జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

(మొదటి తరువాయి) రాజీపడదగిన సివిల్ కేసులు,భూ వివాదాలు,వాహన ప్రమాద పరిహార కేసులు,చిట్‌ఫండ్ కేసులు,చెక్‌బౌన్స్‌కేసులు, వైవాహిక కేసులు,తగాదాలు,అన్ని రకాల ట్రాఫిక్ కేసులకు సంబంధించి జాతీయ లోక్ అదాలత్‌నందు ఇరువర్గాల కక్షీదారులు అంగీకారయోగ్యమైన సత్వర పరిష్కారం ఈ లోక్ అదాలత్ ద్వారా పొందవచ్చని,ఇరువర్గాల కక్షిదారులు లోక్ అదాలత్‌ను సద్వినియోగించుకొని సమస్యలను పరిష్కరించుకోవాలని,మరిన్ని వివరాల కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులను సంప్రదించాల్సిందిగా పోలీస్ కమిషనర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎస్పీ మనాన్ భట్,అదనపు డిసిపి రవి,సిసిఆర్‌బి ఇన్స్‌స్పెక్టర్లు శ్రీధర్ రావు,శ్రీనివాస్,కరుణాకర్ పాల్గొన్నారు.

## చిట్టిమల్ల నరసింహా చారికి కాంగ్రెస్ నేతల నివాళులు



**వర్ధన్నపేట,10డిసెంబర్,(తరంగాలు):**వర్ధన్నపేట పట్టణానికి చెందిన ప్రముఖ బంగారం వ్యాపారి చిట్టిమల్ల నరసింహా చారికి వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైస సురేష్ లు నివాళులు అర్పించారు.మంగళవారం పట్టణంలోని రెండవ వార్డులోని నరసింహా చారి నివాసంలో ఏర్పాటు చేసిన ఆయన ప్రథమ సంవత్సరికం కార్యక్రమానికి వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైస సురేష్ లు హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులు చిట్టిమల్ల వేణుగోపాల్,రాజేంద్ర ప్రసాద్ లను కలిశారు.ఈ కార్యక్రమంలో రామగిరి పవన్, దుబ్బాక రాజ్ కుమార్,కందగట్ల భాస్కర్,రామగిరి రవి,తదితరులు పాల్గొన్నారు.

# ఆశ వర్కర్లకు అండగా ఉంటా



(మొదటి తరువాయి) ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి సోమవారం ఆశ వర్కర్లు మెడికల్ అండ్ హెల్త్ డైరెక్టర్ కార్యాలయం ముందు శాంతియుతంగా నిరసన చేస్తుంటే పోలీసులు ఆడపిల్లలు అని కూడా చూడకుండా వారిపై లాఠీచార్జి చేసి అమానుషంగా ప్రవర్తించడాన్ని తీవ్రంగా ఖండించారు.గత కెసిఆర్ ప్రభుత్వం ఆశ వర్కర్లను గుర్తించి 1500 రూపాయలు ఉన్న వేతనాన్ని 10 వేల రూపాయలకు తీసుకెళ్లిందని వారికి సమూచిత స్థానం కల్పించి గౌరవప్రదంగా ఉండటానికి ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే ప్రతి పి ఆర్ సి లో జీతం పెరిగే విధంగా కేసీఆర్ ప్రభుత్వం చర్యలు తీసుకుందని గుర్తుచేశారు. రేవంత్ ప్రభుత్వం వారితో సర్వేల పేరుతో వెట్టి చాకిరి చేపించుకుంటూ డబ్బులు ఇవ్వట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు.కరోనా సమయంలో ఆశా వర్కర్ల పాత్ర కీలకమైంది అన్నారు. అలాంటి వారిపై లాఠీ ఛార్జ్ చేయడం బాధాకరమన్నారు.ఆశ వర్కర్లకు ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా నెలకు 18000వేలు చెల్లించి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఆశ వర్కర్లకు అండగా ఉంటారని, అధైర్య పడద్దని భరోసా ఇచ్చారు.

# యువజన కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి

(మొదటి తరువాయి)

సాగాలని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి సూచించారు.మంగళవారం పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డిని హైదరాబాద్ బంజారా హిల్స్ లోని ఆమె నివాసంలో వరంగల్ అర్బన్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కేఆర్ దిలీప్ రాజ్ మర్యాదపూర్వకంగా కలిసారు.ఇటీవల జరిగిన ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన యువజన కాంగ్రెస్ ఎన్నికలలో వరంగల్ అర్బన్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా ఘన విజయం సాధించిన,వర్ధన్నపేట శాసనసభ్యులు,విశ్రాంత ఐపీఎస్ అధికారి కెఆర్ నాగరాజు కుమారుడైన




కెఆర్ దిలీప్ రాజ్ ను ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి అభినందించి, శాలువాలతో సన్మానించి,శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పత్రి భాను ప్రసాద్,నాయకులు రుగ్వేద్ రెడ్డి,వరుణ్,వివిధ మండలాల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు,పాల్గొన్నారు.

## కాజీపేట కోచ్ ఫ్యాక్టరీని నెలకొల్పే వరకు

# బీఆర్ఎస్ విశ్రమించదు

**న్యూఢిల్లీ,10డిసెంబర్(తరంగాలు)**:తెలంగాణ రాష్ట్రం,ప్రజల ప్రయోజనాలు,న్యాయమైన హక్కుల సాధనకు కేంద్ర ప్రభుత్వంతో తమ పార్టీ నిరంతరం పోరాడుతూనే ఉంటుందని భారత రాష్ట్ర సమితి(బీఆర్ఎస్) పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర స్పష్టం చేశారు.ఢిల్లీలోని తెలంగాణ భవన్ లో మంగళవారం ఆయన ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ తదితరులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఖాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటునకు తమ పార్టీ మొదటి నుంచి కొట్లాడుతూనే ఉందని, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రధాని నరేంద్ర మోడీని గతంలో పలుమార్లు కలిసి కోరడం,లేఖలు రాయడం జరిగిందన్నారు.అదేవిధంగా వినోద్ కుమార్, కల్వకుంట్ల కవిత లోకసభ సభ్యులుగా ఉన్నప్పుడు సంబంధిత మంత్రులు,అధికారులను కలిసి డిమాండ్ చేయడం,వినతిపత్రాలు అందజేశారని ఆయన వివరించారు.కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు



కోసం కేసీఆర్ 160ఎకరాల భూమిని కూడా కేటాయించిన విషయాన్ని ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు.ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో పేర్కొన్నట్లు,గతంలో హామీనిచ్చిన మేరకు కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటునకు వెంటనే తగు చర్యలు తీసుకోవలసిందిగా సోమవారం రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను కోరామని చెప్పారు.కోచ్ ఫ్యాక్టరీని నెలకొల్పే వరకు బీఆర్ఎస్ విశ్రమించదని, పార్లమెంట్ లోపల,బయట పోరాడుతుందని ఎంపీ వద్దిరాజు స్పష్టం చేశారు.వ్యాగన్ రిపేర్ సెంటర్, వచ్చే కోచ్ ఫ్యాక్టరీ ఉద్యోగాలలో 60శాతం స్థానికులకే ఇవ్వాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తుందన్నారు.తెలంగాణలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు సభలో అడుగుపెట్టకుండా అరెస్టులు చేయడాన్ని ఎంపీ రవిచంద్ర తీవ్రంగా ఖండించారు.మోడీ,అదానీ ఫోటోలతో ఉన్న టీ షర్ట్ ధరించి రాహుల్ గాంధీ పార్లమెంట్ లో అడుగుపెట్టడాన్ని ఆయన ప్రస్తావిస్తూ,అదే తమ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు అదానీ,రేవంత్ రెడ్డి ఫోటోలున్న టీ షర్ట్స్ వేసుకుని వస్తే గేట్ వద్దనే అడ్డుకుని అరెస్టులు చేయడంలో అర్థమేమిటో ప్రజలు గ్రహించారని ఎంపీ వద్దిరాజు వ్యాఖ్యానించారు.

## ఇల్లందలో ప్రారంభమైన మండల స్థాయి సీఎం కప్ పోటీలు

**కబడ్డీ ఆడి క్రీడాకారులను ఉత్తేజపరిచిన తహసీల్దార్,ఎంపీడీఓ**





**వర్ధన్నపేట,10డిసెంబర్, తరంగాలు** :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలను ఘనంగా ప్రారంభించారు.వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామ ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో మంగళవారం నుంచి మూడు రోజుల పాటు జరిగే మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను ప్రారంభం ఇల్లంద గ్రామ ప్రత్యేకాధికారి,తహసీల్దార్ విజయ్ సాగర్,ఎంపీడీఓ వెంకటరమణ లు కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.అనంతరం అధికారులు క్రీడాకారులను పరిచయం చేసుకొని కబడ్డీ ఆడి క్రీడాకారులను ఉత్తేజపరిచారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ ఛైర్మెన్ నరుకుడు వెంకటయ్య,పాక్స్ ఛైర్మెన్ కొడగాని రాజేష్ ఖన్నా,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ,కాంగ్రెస్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్,బీజేపీ నాయకులు రాయపురపు కుమారస్వామి,బిఆర్ ఎస్ నాయకులు ఏరుకొండ వేణుగోపాల్ రావు,పాఠశాల ఉపాధ్యాయులు,గ్రామస్థులు,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీ నాయకుడికి ఎమ్మెల్యే
# యశస్విని రెడ్డి పరామర్శ



**హైదరాబాద్,10డిసెంబర్, తరంగాలు:** కాంగ్రెస్ పార్టీ నాయకుడిని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి పరామర్శించారు.దేవరుప్పుల మండలంలోని పెద్దమడూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోనగిరి నరసింహులు అనారోగ్యం కారణంగా హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా మంగళవారం ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి ఆసుపత్రికి చేరుకొని బాధితుడిని,వారి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు.ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యులతో చరవాణిలో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు.ఎమ్మెల్యే వెంట మండల అధ్యక్షులు నల్ల శ్రీరామ్,పార్టీ ముఖ్యనాయకులు, తదితరులు ఉన్నారు.



### మండల స్థాయి క్రీడల పోటీలను ప్రారంభించిన
## ప్రత్యేక అధికారి గోవింద రాజన్



**నల్లబెల్లి, 10,డిసెంబర్ (తరంగాలు):** మండల స్థాయి సీఎం కప్ క్రీడల పోటీలను మండల ప్రత్యేక అధికారి గోవిందరాజన్ కాకతీయ బ్రిలియంట్ స్టార్స్ హై స్కూల్ లో ప్రారంభించారు.ఈపోటీలు కబడ్డీ, వాలీబాల్, కోకో అథ్లెటిక్స్ లో జరుగుతాయి. పోటీలలో వివిధ గ్రామాల క్రీడాకారులు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. పోటీలను 10 నుండి 13 వరకు నిర్వహిస్తారు. కార్యక్రమానికి ఎంపీడీఓ నరసింహమూర్తి తహసీల్దార్ ముప్పు. కృష్ణ .ఎంపీవో,ఏ ఎస్ ఓ .పంచాయతీ కార్యదర్శులు వివిధ పాఠశాలల పిడి లు,పిఈటిలు .కాకతీయ బ్రిలియంట్ స్టార్స్ పాఠశాల ప్రిన్సిపాల్ పాల్గొన్నారు. మండల స్థాయి లో ఉత్తమ క్రీడాకారులను ఎంపిక చేసి జిల్లా స్థాయి సీఎం కప్ పోటీలకు పంపిస్తామని తెలిపారు.

### లావణ్య చిత్రపటానికి
## పెద్ది సుదర్శన్ రెడ్డి నివాళి



**నర్సంపేటఆర్సి,10, డిసెంబర్(తరంగాలు):** నర్సంపేట మాజీ ఎంపీపీ బిఆర్ఎస్ పార్టీ నాయకులు,13వ వార్డు కౌన్సిలర్ రుద్రవరం ఓం ప్రకాష్ మల్లేశ్వరి కుమారుడు రుద్ర వంశీకృష్ణ సతీమణి రుద్ర లావణ్య గత సంవత్సరం మృతి చెందాడు.మంగళవారం క్రీ.శే.రుద్ర లావణ్య సంవత్సరిక కార్యక్రమానికి నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ముఖ్య అదితిగా హాజరై లావణ్య చిత్రపటానికి పూలు వేసి నివాళు లర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు నల్ల మనోహర్ రెడ్డి ,నర్సంపేట పట్టణ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్,మున్సిపల్ కౌన్సిలర్స్,పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లిని అవమానించిన
# రేవంత్ సర్కార్ కు పతనం తప్పదు

### కేసీఆర్ అంటేనే తెలంగాణ అంటే కేసీఆర్
### బిఆర్ఎస్ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఊడుగుల ప్రవీణ్ గౌడ్



**నల్లబెల్లి,10,డిసెంబర్(తరంగాలు):** నల్లబెల్లి మండలం బోల్లోనిపల్లి పల్లి గ్రామంలో మంగళవారం రాష్ట్ర బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటి. రామారావు నర్సంపేట మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశానుసారం మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర సచివాలయం ఎదుట కాంగ్రెస్ తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణను నిరసిస్తూ ఉద్యమ తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకంతో శుద్ధిచేసి నిరసన వ్యక్తం చేయడం జరిగింది.ఈ సందర్భంగా మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఊడుగుల ప్రవీణ్ గౌడ్ మాట్లాడుతూ ఆరు గ్యారంటీలు అనే మోసపూరిత వాగ్దానాలతో గద్దె నెక్కిన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా అనాలోచిత నిర్ణయాలతో ఉద్యమ చరిత్ర కలిగిన కేసీఆర్ గుర్తులను చెరిపేయలనుకోవడం తెలివి తక్కువ తనమన్నారు.ముఖ్యమంత్రి నిర్ణయాలతో తెలంగాణ సమాజం సిగ్గుపడుతుందన్నారు.. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందుకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ చైర్మన్ చెట్టుపెల్లి మురళీధర్ రావు, మాజీ ఎంపీపీ కక్కేర్ల శ్రీనివాస్ గౌడ్, మండల పార్టీ కార్యదర్శి కొత్తపల్లి కోటిలింగాచారి, మాజీ వైస్ ఎంపీపీ గందే శ్రీలత శ్రీనివాస్ గుప్తా, క్లస్టర్ ఇంచార్జి మామి%శీ%డ్ల మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్, ఎంపీటీసీలు చీకటి ప్రకాష్, దేవేందర్, బొట్ల ఎల్లస్వామి, గుగులోతు రాము, సారయ్య, పాలేపు రవీందర్, బొల్ల శ్రీలత రమేష్, మండల నాయకులు గొనె రాంబాబు, బొట్ల పవన్, భట్టు సాంబయ్య, తిప్పని రవీందర్, మోహన్, సురేష్, బత్తిని కుమారస్వామి, గ్రామ పార్టీ అధ్యక్షుడు రాము, చాంద్ పాషా, పులి రమేష్, గుంపుల రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీఎంకు షోకాజ్ నోటీసులు జారీ

### ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సౌకర్యాలపై అసహనం
### వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి





**నల్లబెల్లి,10,డిసెంబర్(తరంగాలు):** రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడం మనందరి బాధ్యత అని వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి అన్నారు మంగళవారం ఆమె మండలంలోని నారక్క పేట నల్లబెల్లి దాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు ఈ సందర్భంగా ఆమె నల్లబెల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఐకెపి సెంటర్లో సౌకర్యాలపై అసహనం వ్యక్తం చేశారు కొనుగోలు కేంద్రంలో ఏర్పాటు చేసిన దాన్యం క్లీనింగ్ మిషన్ ఎందుకు వాడటం లేదని కనీసం దానికి కరెంటు కనెక్షన్ కూడా ఇవ్వకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు ఐకెపి సెంటర్ నిర్వాహకులు ఎంతమంది ఉన్నారని ప్రశ్నించగా ఒకరితోనే నిర్వహణ చేస్తున్నట్లు తెలిపారు ఒకరితో ఎలా సాధ్యమవుతుందని కమిషన్ల కోసం ఇలాంటి కక్కుర్తి పనులు చేయకూడదని ఆమె మందలించారు ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఉండాల్సిన కనీస సౌకర్యాలు మంచినీరు కరెంటు తార్పాలిన్ వరదలు లేకపోవడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు సెంటర్ నిర్వహణ సరిగా లేదని ఏపీఎం సునీతపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేస్తూ షోకాజ్ నోటీసులు జారీ చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు ఇప్పటికైనా రైతులకు అందుబాటులో ఉండాలని అన్నారు సెంటర్ నిర్వహణ ఒకరితో సాధ్యం కాదని అన్నారు ఐకెపి వాళ్లకు సాధ్యం కాకపోతే సెంటర్ మూసివేసి వేరే సెంటర్ ఏర్పాటు చేయాల్సి ఉంటుందని ఆమె తెలిపారు అనంతరం ఆమె రైతులతో మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో మాత్రమే దాన్యం అమ్ముకోవాలన్నారు ప్రభుత్వం అందించే 500 రూపాయల బోనసు డబ్బులు తప్పకుండా రైతుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందని ఈ విషయంలో ఎవరి మాటలు నమ్మి రైతులు మోసపోకూడదని తెలిపారు ఈ కార్యక్రమంలో వారి వెంట డిఆర్డిఓ కౌసల్యాదేవి. ఏపీడి రేణుక. డీపీఎం భవాని. తహసిల్దార్ ముప్పు.కృష్ణ. ఏ ఈ ఓ శ్రీకాంత్ .తదితరులు పాల్గొన్నారు

# సైలెన్సర్లు మార్పు చేస్తే క్రిమినల్ చర్యలు

ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ



**వరంగల్,10డిసెంబర్.తరంగాలు:** ద్విచక్ర వాహనదారులు కంపెనీతో వచ్చిన సైలెన్సర్లను ఎలాంటి మార్పు చేసిన వాహనదారుడితో పాటు మార్పు చేసిన మెకానికిపై క్రిమినల్ చర్యలు తీసుకోబడుతాయని వరంగల్ కమిషనరేట్ ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ హెచ్చరించారు. ట్రాఫిక్ పోలీసులు బుధవారం అదాలత్ జంక్షన్ వద్ద అధిక శబ్ధం చేసే ద్విచక్రవాహన సైలెన్సర్లను రోడ్ రోలర్‌తో ధ్వంసం చేసారు. వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ అదేశాల మేరకు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాల కంపెనీ సైలెన్సర్ స్థానంలో అధిక శబ్ధం వచ్చే సైలెన్సర్ల ఏర్పాటుపై ట్రాఫిక్ పోలీసులు ఉక్కుపాదం మోపారు. ఇందులో భాగంగా గత కొద్ది రోజులుగా ట్రై సిటీ పరిధిలో నిర్వహించిన ప్రత్యేక తనీఖీల్లో నిబంధనలు విరుద్ధంగా అధిక శబ్ధం వచ్చే సైలెన్సర్లు ఏర్పాటు చేసిన ద్విచక్రవాహనాలను గుర్తించి వాటి నుండి మార్పు చేసిన సైలెన్సర్లను ట్రాఫిక్ పోలీసులు తొలగించారు. ట్రాఫిక్ పోలీసులు తొలగించిన సైలెన్సర్లను మరోమారు వినియోగించకుండా రోడ్ రోలర్ సాయంతో 263కు పైగా సైలెన్సర్లను ట్రాఫిక్ పోలీసులు ధ్వంసం చేసారు. ధ్వంసం చేసిన సైలెన్సర్లలో హనుమకొండకు చెందినవి 120 కాగా కాజీపేట 82 వరంగల్ 6 1 వున్నాయి. అనంతరం ట్రాఫిక్ ఎసిపి మాట్లాడుతూ సిపి అదేశాల మేరకు నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాల సైలెన్సర్లను మార్పు చేయడం చట్టరిత్యా నేరమని, శబ్ద కాలుష్య నియంత్రణతో పాటు ప్రజాఆరోగ్యాన్ని దృష్టిలో వుంచుకోని అధికంగా శబ్దం చేసే ద్విచక్రవాహనలపై ప్రత్యేక దృష్టి సారించి తనీఖీలు చేపట్టడం జరిగింది. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులకు తెలియజేయునది కంపెనీతో వచ్చిన సైలెన్సర్లను మాత్రమే వినియోగించుకోవాలని,ఎవరైన వాహనదారుడు సైలెన్సర్ మార్పు చేసే వారిపై పోలీసులు క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అదేవిధంగా వాహనదారులకు ఆర్టీఐ ద్వారా 03 నెలలు ల్కెసెన్సు రద్దు చేయడం తో పాటు వాహనాన్ని సీజ్ చేయడం జరుగుతుందన్నారు. మెకానిక్లులు కూడా ఎట్టి పరిస్థితిలో ద్విచక్రవాహనాలకు సైలెన్సర్ల మార్పుకు ప్రోత్సహించవద్దని, ఇకపైన సైలెన్సర్ల మార్పుకు సహకరించిన మెకానిక్లపై క్రిమినల్ చర్యలు తీసుకోబడుతాయని. ఏసిపి తెలియజేసారు. ఈ కార్యక్రమములో వరంగల్, హనుమకొండ, కాజీపేట ట్రాఫిక్ ఇన్స్‌స్పెక్టర్లు రామకృష్ణ, సీతారెడ్డి, నాగబాబు, ఎస్.ఐలు క్రాంతికుమార్, రామారావుతో పాటు ఇతర ట్రాఫిక్ సిబ్బంది పాల్గోన్నారు.



# పంజాబ్ విమానాశ్రయంలో రాయల నాగేశ్వరరావుకు స్వాగతం పలికిన రాష్ట్ర కార్పొరేషన్ అధికారులు



**పాలేరు ఆర్సీ.10 డిసెంబర్ (తరంగాలు).** పంజాబ్ రాష్ట్రంలో గిడ్డంగుల సంస్థ కు సంబంధించిన వివిధ అంశాలపై పరిశీలన మరియు నిర్వాహణ గురించి. అధ్యయనం చేసేందుకు వెళ్లిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పంజాబ్ విమానాశ్రయం లో ఆరాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ జనరల్ మేనేజర్ స్వాగతం పలికారు..రాయల నాగేశ్వరరావు ,వెంట గిడ్డంగుల సంస్థ ఎండీ కొర్రా లక్ష్మీ.జనరల్ మేనేజర్ ఉన్నారు..

## సిపిఎం పాలేరు డివిజన్ మహాసభలను జయప్రదం చేయండి

**పాలేరుఆర్సీ.10డిసెంబర్.తరంగాలు:** పాలేరు నియోజకవర్గంలో కూసుమంచి మండలం లోఈ నెల 12వ ఖమ్మం రూరల్ మండలం లోని ఎదులాపురం గ్రామంలో జరిగే సిపిఎం పాలేరు డివిజన్ మహాసభలను జయప్రదం చేయాలని ,సిపిఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్ (రాజు) మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ మహాసభలకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు పోతినేని సుదర్శన్ రావు ,జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండి రమేష్, బుగ్గవీటి సరళ పాల్గొంటున్నారు. డివిజన్ మహాసభకు ఎంపికైన ప్రతినిధులు, తప్పకుండా ఎర్ర చొక్కాలు, మహిళలు ఎర్ర చీరలు ధరించి గురువారం ఉదయం 9 గంటలకు సమయపాలన పాటించి ఎదులాపురం గ్రామానికి చేరుకోవాలని పిలుపునిచ్చారు.



# ధైర్యమే విజయానికి తొలిమెట్టు

హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ జనరల్ మేనేజర్ వెంకన్న నాయక్



**పాలేరు ఆర్సీ.10డిసెంబర్ (తరంగాలు):** విద్యార్థుల విజయానికి ధైర్యమే తొలిమెట్టని, ఎలాంటి అవాంతరాలు ఎదురైనా పట్టు విడవకుండా ప్రయత్నిస్తే విజయం తప్పకుండా సొంతమవుతుందని, హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్ పోర్ట్ జనరల్ మేనేజర్ గంగావత్ వెంకన్న నాయక్ వివరించారు. ఈరోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కూసుమంచి నందు విద్యార్థులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. గార్ల మండలంలో అత్యంత పేద కుటుంబంలో జన్మించిన తాను ధైర్యంతోనే ఒక్కొక్క అడుగు వేసుకుంటూ జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగానని, ఈరోజు ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ గా పనిచేస్తున్నట్లు తెలిపారు.ఇంగ్లీష్ మీడియం లో చదివే విద్యార్థులు భయపడకుండా ఇంగ్లీష్ ను ఎదుర్కోవాలని వివరించారు. ఆ ధైర్యమే జీవితంలో ఎదగడానికి సహకరిస్తుందని తెలిపారు.ఈ సందర్భంగా విమానయాన శాఖ లో మరియు ఎయిర్ పోర్టులో ఉండే ఉద్యోగ అవకాశాల గురించి వివరించారు. ప్రతినెల తన వేతనంలో 30% ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను కలిసి ఎారితో మాట్లాడేందుకు ఖర్చు చేస్తున్నట్లు వివరించారు. రెండు గంటల పాటు విద్యార్థులకు జీవిత లక్ష్యాల గురించి, వాటిని చేరుకోవడానికి చేయాల్సిన కృషి గురించి వివరించారు.



ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు ఆర్.విక్రమ్ రెడ్డి ఉపాధ్యాయులు రాజ శేఖర్, నాగేశ్వరరావు ,స్వరూప రాణి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లి విగ్రహం రూపు రేఖలు మార్చడం సరైంది కాదు



**వర్ధన్నపేట,10డిసెంబర్,(తరంగాలు):** తెలంగాణ ఉద్యమ నేత,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై సీఎం రేవంత్ రెడ్డి కక్ష సాధింపు చర్యలకు పాలపడుతున్నారని అందులో భాగంగానే తెలంగాణ తల్లి విగ్రహం రూపు రేఖలను మార్చేశారని వర్ధన్నపేట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తూల్ల కుమారస్వామి అన్నారు.మంగళవారం వర్ధన్నపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేసి తమ నిరసనను తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసిన విగ్రహం తెలంగాణ తల్లి విగ్రహం కాదని కాంగ్రెస్ తల్లి విగ్రహం అని ఆరోపించారు.ఎవరికైనా తల్లి ఒకరే ఉంటారని అలాంటప్పుడు విగ్రహంలో రూపు రేఖలు మార్చడం ఎందుకని ప్రశ్నించారు. ఈ కార్యక్రమం లో వర్ధన్నపేట మున్సిపల్ వైస్ చైర్మన్ కోమాండ్ల ఎలెందర్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు గుజ్జ గోపాల్ రావు,గుజ్జ సంపత్ రెడ్డి,పట్టణ ప్రధాన కార్యదర్శి కొండేటి శ్రీనివాస్,కౌన్సిలర్ తోటకూరి రాజమణి,నాయకులు సుంకరి సాంబయ్య,అంజన్ రావు,మున్నూరు సోము,బొచ్చు యాదగిరి,తిరుపతి సురేష్,కంజర్ల మహేశ్,మునిగాల రాములు, మాడిశెట్టి లక్ష్మణ్,రవీందర్ రెడ్డి,గోపాల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.